★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు


ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 3 | సంచిక : 14 | ఎడిటర్ : వై. కనకరాజు | 2009 మార్చి 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.

(పాఠకుల కోరికపై మరో సారి)



★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

ప్రపంచమంతా విజ్ఞానముతో విలసిల్లుతున్న నేటి దినాలలో ఆస్తికులు (దేవుని నమ్మినవారు) "కీర్తించునది" ఎవరిని? మన దృష్టిలో కీర్తనీయుడు ఎవరు? అలా పరిశీలన చేస్తూ వ్రాసిన ఈ వ్యాసం మనందరి ఆధ్యాత్మిక మేలుకొరకేయని గ్రహించగలరు.

ఈ విశ్వమంతా ఒక ప్రణాళికలో ఉండి పరిభ్రమిస్తున్నట్లు నేటి విజ్ఞానవేత్తలు తెలియజేశారు. మన కంటికి కనిపించే వస్తువులలో (మనం తయారు చేసినవి) ఏవైనా పరిభ్రమించాలంటే వాటంతట అవే పరిభ్రమించ (తిరగలేవు) లేవు. అలా తిరగాలంటే వాటిని "త్రిప్పేవాడైనా" ఉండాలి. లేక త్రిప్పుటకు కారణమైన శక్తి అయినా వుండాలి. మనం చేసిన వస్తువులు చలించుటకే శక్తి కావల్సివస్తున్నప్పుడు, విశ్వంలో గల నక్షత్ర, గ్రహ సముదాయాలు వాటంతట అవే తిరుగుతున్నాయి అని తలంచుట తప్పునుమా! విశ్వంలో తిరుగుచున్న వస్తువులు ఎంత పెద్దవో సైన్సు అవగాహన ఉన్నవారందరికిని తెలుసు. నక్షత్ర, గ్రహాల్లో ఎక్కువ శాతం భూమికంటే అనేక రెట్లు పెద్దవని నేటి శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. మనం నమ్ముతున్నాం. "కీర్తన" అంటేనే ఆధ్యాత్మిక సంబంధం గలది. పాటలన్నవి ఎందరినో పొగుడుతూ వ్రాయెుచ్చు. కీర్తనలు మాత్రము దేవుని శక్తిని, కార్యములను మహిమను తెలియజేస్తూ మహిమా స్వరూపియైన దేవుని కీర్తించుటకు వ్రాయబడినవై ఉండాలంటోంది ఆధ్యాత్మికత. అపుడే ఆ కీర్తనలకు అర్థం, పరమార్థం ఉంటుంది. అంతేగానీ ఎవరిని పడితే వారిని పొగడ్తూ వ్రాయబడినవి కీర్తనలు కానేరవు. అవి పాటలు అనిపించుకుంటాయి. పాటలనేవి ఎవరిని గూర్చైనా వ్రాయబడవచ్చు. అవి వారి వారి ఇష్టప్రకారం ఎదుటి వారిని పొగడుతూ వ్రాస్తారు. కానీ కీర్తనలనేవి కేవలం దేవుని గూర్చి మాత్రమే వ్రాయబడాలి. కీర్తనలకు, పాటలకు ఉన్న తేడా ఇదే. కీర్తనలకు ప్రభువైన యేసుక్రీస్తు తగినవారని ఆయన "కీర్తనీయుడని" బైబిలు చదువు వారందరకును సుళువుగా తెలుస్తుంది, అర్ధమవుతుంది.

దేవుడు తప్ప తరతరాలలో కీర్తింపబడునట్లు ఉన్న వారెవరు? ఆయన "ఉన్నవాడు" మనం సంపాదించుకున్న లేక మనవనుకున్న కీర్తి, ప్రతిష్టలు ఎన్ని తరాలు ఎవరైనా గుర్తించు కుంటారు? ఆలోచించండి! అవి కొన్ని తరాలవారు మాత్రమే గుర్తుంచుకొనే అవకాశముంది. అలా కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నవారు అందరిచే కీర్తించబడుతున్నారా అని ఆలోచిస్తే అందరిచే కీర్తింపబడలేరు. అనేకులు వారిని ద్వేషించేవారుగా కూడా ఉంటారు. జగమెరిగిన సత్యమిది. అందుకారణంచే సాధారణంగా మానవులెవరూ కీర్తనీయులు అనిపించుకొనుట బహు కష్టతరమైన విషయం. అంతటి కష్టతరమైన విషయం మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు విషయంలో సులభతరమైనట్లు చరిత్రను, బైబిలును పరిశోధించిన వారికి సుళువుగా అర్ధమవుతుంది. మానవ చరిత్రను వ్రాయాలంటే ఆయన శకాన్ని బట్టి క్రీస్తుకు పూర్వమని, క్రీస్తునందు అన్ని వ్రాయుట మనకు తెలుసు. ఇట్టి విధమైన కారణముచే చరిత్రకారులైనను లేక నేటి ప్రపంచంలో ఉన్న వారందరును ఆయన క్రీస్తుశకాన్ని అనుసరించి కాలాన్ని లెక్కించుట వలన ఆయన అందరిచే కీర్తింపబడుచున్న "కీర్తనీయుడ'ని క్రైస్తవులు తలంచుట తప్పుకాదుసుమా! బైబిలు నందు గల వచనాలవల్ల క్రైస్తవులందరూ ఆయనను లోక రక్షకుడని, దేవుని కుమారుడని, తన శిలువ మరణంలో చిందించిన పరిశుద్ధ రక్తం వల్ల మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసారని విశ్వసిస్తారు. అంతటి మహిమా స్వరూప జీవన విధానము తమ బ్రతుకుకాలంలో చూపించుట శరీరాశలు, నేత్రాశలు, జీవపు డంబములు గల మానవులకు బహుకష్టతరము. యేసుక్రీస్తు తన బ్రతుకుకాలంలో పరలోకపు తండ్రియైన దేవుని పని సంపూర్తిగా నెరవేర్చుటకు బద్ధులైయున్నట్లును బైబిలునందు లేఖనాలు స్పష్టపరుస్తాయి. అందరును తమ కొరకు, తమ వారి కొరకు జీవిస్తున్నట్లు మనకు తెలుసు. యేసుక్రీస్తు మాత్రం తమవారిని గూర్చి అన్న మాటగా బైబిలునందున్న వచనం చూసి గ్రహించుకుందాము.

(ఇంకావుంది)

యలమంచిలి మండల పాస్టర్స్ ఫెలోషిప్



2 లో...

బహిరంగ సభల్లోను, ఫెలోషిప్‌ల్లోను, కూటముల్లోను, టీ.వి.ల్లోను.....దుర్బోధలు బోధిస్తున్న ప్రసంగీకులకు చెక్ పెట్టనున్న క్రైస్తవనాడు

" దేవుని జ్ఞానము చెప్పినదేమనగా "

5 లో...

CBCNC వివరాలు


8లో...

క్రీస్తు ఆత్మ సమాజ సంఘం ప్రారంభం




4 లో...

## పబ్బులపై దాడిని ఖండించిన ఆద్వానీ



మంగళూరులోని ఒక పబ్‌పై గతనెల చివరి వారంలో శ్రీరామ్ సేన కార్యకర్తలు దాడిచేసిన సంఘటనను బిజెపి సీనియర్ నాయకుడు ఎల్‌కె ఆద్వానీ ఖండించారు. పబ్‌కు వెళ్ళిన యువతులపై దాడిచేయడం భారతీయ సంస్కృతికి విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం ఇక్కడ జరిగిన ఒక ర్యాలీలో ఆద్వానీ ప్రసంగిస్తూ మంగళూరులో యువతులపై జరిగిన దాడిని తాను ఖండిస్తున్నాని, భారతీయ స ంస కృతికి విరుద్ధమైన ఇటువంటి సంఘటనపై రెండో అభిప్రాయానికి తావులేదని స్పష్టం చేశారు. పబ్‌లపై నిర్వహణపై యువతకు భిన్నాభిప్రాయాలు వుండచ్చునని, అయితే మరొకరిపై తమ భావజాలన్ని రుద్దే హక్కు ఎవరికీ లేదని ఆద్వానీ అన్నారు.

## సమరానికి సై




- ❑ ముమ్మరంగా వలసలు
- ❑ ఎన్నికల సమాయానికి ఎవరెటో?.. అంతా అయోమయం!
- ❑ నమ్మశక్యం కాని వరాలతో పార్టీల మేనిఫెస్టోలతో ఓటర్లకు గాలం

శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి!!

మరనాత వేసవి వేద పాఠశాల
విశాఖపట్నం

మరనాత విశ్వాస సమాజపు పరిచర్య



తెలుగు వారికి సువార్తను అందించే మహోద్యమంలో సుశిక్షితులైన సువార్తికులు, కాపరుల కొరత తీవ్రంగా ఉంది.

యేసుక్రీస్తు సువార్త మార్పులేనిది కాని మారుతున్న కాలానుగుణంగా సువార్త పరిచర్య పద్ధతులలో మార్పు రావాలి. రెండు దశాబ్దాలకు పైగా మరనాత వేద పాఠశాల యౌవ్వనస్థులను సేవ, వాక్య తర్ఫీదులో దైవసేవకు, దేశసేవకు అక్కరకు వచ్చే యోధులుగా తీర్చిదిద్దుటలో ఉన్నతస్థాయికి చేరుకున్నది.

ముండు వేసవిలో సహితం చల్లని, ఆహ్లాదకరమైన ప్రకృతి అందాలొలికే విశాఖ నగరంలో వేద పాఠశాల వారి వినూత్న శిక్షణా కార్యక్రమం.

అర్హతలు :- రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు మరియు తర్ఫీదు పొందని సంఘ పెద్దలు, సువార్తికులు, సేవకులు మరియు పరిచర్య యందు ఆసక్తిగల వారు

భోజనము, వసతి : ఉచితం, బోధనా భాష : తెలుగు

స్త్రీలకు ప్రత్యేక వసతి


ఆరువారములు వేదాంతశిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ మరియు వారికి అవసరమైన సంఘ స్థాపన, సేవార్థమైన ప్రోత్సాహ మియ్యబడును.

ప్రత్యేకతలు
విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశి, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము

గత సంవత్సర అనుభవాన్ని బట్టి సీట్లు పరిమితం గనుక వెంటనే సంప్రదించగలరు.

ఏప్రియల్ 20 న ప్రారంభించబడి మే 30 న ముగించబడును

సోమవారం ఉదయం నుండి శుక్రవారం మధ్యాహ్నం వరకు తరగతులకు హాజరైన పిమ్మట తమ సేవాక్షేత్రంలకు వెళ్ళవచ్చు



వివరములకు :
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com.,M.Div.(U.S.A) డైరెక్టర్
మరనాత వేద పాఠశాల, డోర్ నెం. 50-1-61/3, ఎ. ఎస్.ఆర్. నగర్,
సీతమ్మధార, విశాఖపట్నం - 530013, సెల్ : 9848124651,
ఫోన్ : 0891 - 2793296, 2504847, 9949590555

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం

➡ యేసు ఒక సాధారణ ప్రవక్తేనా?
➡ త్రిత్వము, త్రియేకదేవుడు అని బైబిల్లోలేని పదాలు వల్లిస్తుంటారెందుకు?
➡ పంచకాండములు మోషే వ్రాస్తే.... ఆయన మరణాన్ని గూర్చి ఆయనెలా ద్వితీయోపదేశకాండంలో రాసుకుంటాడు? ఇదెలా సాధ్యం?




**ఇటువంటి ప్రశ్నలు మునుపటి సంచికల్లో చాలా ఇవ్వబడ్డాయి, మీరు చదివారు. వాటన్నిటికి ఇకపై జవాబులు వరుసగా క్రైస్తవనాడులో ఏప్రిల్ సంచిక నుండి వస్తాయి. *మిస్సవకుండా చదవండి. అనేకులకు తెలియపరచి బలపర్చండి. బైబిల్‌పై మీకేసందేహమున్నా మాకు వ్రాయండి.***

**మీరు ప్రశ్నాజవాబులు పంపాల్సిన చిరునామా :** **Y.KANAKA RAJU,** POST BOX - **1635,** AKKAYYAPALEM, VISAKHA-530 016

## న్యూలైఫ్ మినిస్ట్రీస్ డైరెక్టర్స్
# రెవ. కులపతి నీలిమా దంపతులు
## పాల్గొన్న యలమంచిలి మండల పాస్టర్స్ ఫెలోషిప్

షెకిల్లపాలెం గ్రామంలో గల సి.ఒ.యం. చర్చిలో యలమంచిలి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఘనంగా జరిగింది. స్థానిక సంఘ కాపరి రెవ. వి. యేసురాజు సహవాసాన్ని ఫిబ్రవరి నెల పదో తేదీన ఏర్పాటుచేసారు. ముఖ్య అతిధులుగా నాసా సంస్థ అధిపతి రెవ. డా. సి.హెచ్. ప్రేమ్‌దాస్ కుమార్తె నీలిమ, అల్లుడైన రెవ. కులపతి విచ్చేసారు. వారు పాస్టర్లను వాక్యంతోను, సహాయ సహకారాలతోను ఆదరించారు. ఫెలోషిప్ సుమారు 50 మంది దైవసేవకులతో ప్రారంభించడమైనది. న్యూలైఫ్ మినిస్ట్రీస్ పేరుతో వేంపాడులో రెవ. కులపతి, నీలిమా దంపతులు దేవుని సేవ చేస్తూ ఎందరో అనాధలను ఆదరిస్తున్నారు. ఆ విధంగానే ఫెలోషిప్‌లో పాల్గొన్న కాపర్లందరిని వారి వారి అవసరాల బట్టి ఆదరిస్తామని భరోసా ఇచ్చారు. రెవ. కులపతి నీలిమా దంపతులు యలమంచిలి ప్రాంతాన్ని రాబోవు కాలంలో ప్రభువు ఆశీర్వాదాలకు మరింత నోచుకొనేట్లు చేయాలనే ఆసక్తి కలిగి ఉన్నామని ప్రకటించారు. వారు యలమంచిలోనే నివాసమేర్పరచుకుంటామని చెప్పిన విషయం క్రైస్తవనాడు పాఠకులకు విధితమే. ఆ విధంగానే నేడు ఆ దంపతులు ప్రభువు పరిచర్యయందు ఆసక్తితో యలమంచిలి మండల పాస్టర్ల దంపతులనందరిని ఆదరించుటతో పరిచర్యలను మొదలిడినట్లేనని కూడినవారెందరో సాక్ష్యమిచ్చారు. రెవ.కులపతి నీలిమా దంపతులు ఉన్నత విద్యనభ్యసించినవారైననూ యవ్వన ప్రాయమందే ప్రభువు సేవకు తమను తాము అర్పించుకొన్న విధానం ఎందరికో మాదిరి. వారు ఎంతో ఉన్నత స్థితిలో నున్న వారైనను అందరితోను స్నేహభావంగా ఉండుట ఎన్నదగిందే. నాడు ఫెలోషిప్‌లో పాల్గొన్న సేవకుల దంపతులందరికి రెవ. కులపతి నీలిమా దంపతులు నూతన వస్త్రాలు బహుకరించారు. క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలందచేసారు. సేవకులను ఆదరించుటకు ముఖ్యకారణం.... ఆయా సేవకులద్వారా ఆయా ప్రాంతాల్లో ప్రభుని సేవ మరింత బలంగా జరగాలన్నదేనని ఎంతో వినమ్రంగా చెప్పారు రెవ. కులపతి నీలిమా దంపతులు. సేవ బలపడుటకు మరింత కృషి చేస్తామని తమ వంతుగా కాపర్లకు హామీ ఇచ్చారు. రాబోవు దినాల్లో యలమంచిలి మండల పాస్టర్స్ ఫెలోషిప్ మరింత ఏకభావనతో ముమ్మందుకు సాగాలని తాము ఆశిస్తున్నామని చెప్పారు రెవ. కులపతి నీలిమా దంపతులు. అనంతరం స్థానిక కాపరి రెవ. యేసురాజు ఏర్పాటు చేసిన ప్రేమ విందులో పాల్గొని నాటి సహవాసాన్ని ఆశీర్వాదకరంగా ముగించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారిలో యలమంచిలి సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు రెవ. టి.డి.యస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.


రెవ. టి.డి.యస్.కుమార్    వేదికపై ఆసీనులైన రెవ. కులపతి నీలిమా దంపతులు

రెవ.కులపతి నీలిమా దంపతులు








**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**ప్రకటనదారులకు మరియు చందాదారులకు**

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,500/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 3,500/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 5,000/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,500/- |

**ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116**

మీ మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్థసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. కాని ఒక్కోసారి వీలుపడట్లేదు. కాబట్టి మీ ప్రకటనల వివరాలు మాకు ఈమెయిల్ లో పంపితే ప్రచురించగలం.ప్రకటించబడిన రేటు క్రింది ఇవ్వబడిన బ్యాంక్ అకౌంట్లో జమచేసి ఫోన్ చేయగలరు. చందాదారులు చందాలను అలాగే జమచేయవచ్చు. లేదా మీ సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపి సహకరించాలని మనవి. ICICI BANK, CURRENT ACCOUNT NO.: 631605 008664. <u>మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్థారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి!</u> చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.

మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో **ఉచితంగా** ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.

సంవత్సర చందా : రూ. 200/-* అర్థసంవత్సర చందా : రూ. 100/-*

*Address : Editor,* ***CHRISTAVANAADU,*** *3-178, 5th Lane, Adarshnagar, Visakhapatnam-530 040.*
*Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513*

*ఉచితంగా శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

**క్రైస్తవనాడు ఏజెంట్‌నని ఎవరైనా వస్తే పైన ఇవ్వబడిన నెంబర్లకు సంప్రదించాలని మనవి.**


<u>గమనిక:</u> మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు
★ గుర్తున్న వచనాలు పరిశుద్ధ గ్రంధమైన బైబిల్లోవి


**మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.**

క్రైస్తవనాడు పాత పేపర్లు మిస్సయ్యారా?
2008 జనవరి నుండి డిసెంబర్ వరకు గల
పేపర్లు ఎ4 సైజులో (జెరాక్స్ కాపీలు)
స్పైరల్ బైండింగ్‌తో పొందే అవకాశం కేవలం
రూ. 350/- లకే!
<u>*సంప్రదించండి:*</u> 9490266640

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 3 సంచిక : 14 1-15 మార్చి, 2009


☆ ☆ ☆

# సిరిమంతులు

ధనం! ధనం!! ధనం!!! బైబిల్ చేతపట్టుకుంటే చాలు, అత్యధికుల ఆలోచనలివే. వీరిలో పెద్దా, చిన్నా అన్న తేడాలేదు. అందరిదీ ఒకటే రూటు. ఆరూటువైపు ఒకటే పరుగు. లోకంలో క్రీస్తు పని కొరకు పనికిమాలిన సేవకులు?! అనేకుల ఇండ్లల్లో కంప్యూటర్‌లు, వాటికి ఇంటర్‌నెట్‌ల కలెక్షన్లు ఎందుకు? అని ప్రశ్నిస్తున్న వారెందరో. ఈ విషయమై ఆరాతీస్తే విదేశాలకు నిరంతరం ఈమెయిల్స్ ఇచ్చుటకట! తద్వారా విదేశీయుల ఔదార్యాన్ని వీరి ఆస్తులుగా మార్చేందుకని సేవాభారం కలిగిన వారు బహిరంగంగానే చర్చించుకొంటున్నారు. విదేశీ 'దానం' వచ్చుట మొదలైందా! వీర్నిక పట్టలేం! వీరి విలాసాలకు అంతే ఉండదు. సేవలో తిరగాలి కదా బ్రదర్ అని రకరకాల వాహనాలు కూర్చుకుంటారు. గృహోపకరణాలకైతే లెక్కేలేదు. కోటీశ్వరులైన వ్యాపారవేత్తలు, పెద్ద పెద్ద జమీందారులు, ఆఫీసర్ల ఇండ్లల్లో కూడా వీరింట్లో ఉన్నంత హంగామా ఉండదు. వీరిని ఎవరైనా పలకరిస్తే ఇదంతా దేవుని కృప బ్రదర్ మా ప్రార్థన దేవుడు విన్నాడు బ్రదర్ అంటారు. దానికి సంబంధించిన రిఫరెన్సులు బైబిల్లోవి చూపి లేఖనాల్లో సరిగా అవగాహన క్రైస్తవుల్ని బోల్తా కొట్టిస్తూంటారు. వారు కూడా అది నిజమే గాబోలు అనుకొని వారినే మాదిరిగా తీసుకొనుట ప్రారంభిస్తారు. ఇది కూడా అక్కడక్కడ మనం వింటుంటాము లేక చూస్తుంటాం. విదేశీయుల "దానాన్ని" పొందుట తప్పని నా అభిప్రాయంగాదు. ఆ సహకారాన్ని వారు క్రీస్తు సేవపై ఉన్న మక్కువతో ఇస్తుంటారన్నది జగమెరిగిన సత్యం. వారి దానం ఇక్కడ సేవకుల విలాసాలుగా మారుట హేయం. దైవలేఖన వ్యతిరేకం. కాబట్టే నేడు ఆయా దేశాల పరిస్థితి దిగజారుతోంది. ఇప్పటికైనా విదేశీయులు మేల్కొనాలి. ఇక్కడి వారు కూడా ఆయా పరిస్థితుల్ని అంచనా వేసి దేవోగ్రత నుండి తప్పించుకోవాల్సిన అవుసరత ఎంతైనా ఉందని అంటున్నారు బైబిలు పండితులు. దైవోగ్రత రాకుండుటకై తమ తమ తప్పుల్ని సరిచేసుకోవాలంటున్నారు. ఒక వేళ వారికది తప్పనిపించక పోతే.... వారి మనస్సాక్షే వారి మీద నేరం మోపక మానదంటున్నారు. అయినాసరే పర్వాలేదు అనుకుంటారా అది వారి ఇష్టం కాని అప్పటినుండి వారి బ్రతుకులు లోకంలో దిగజారుట తథ్యం అంటున్నారు లేఖనాల్లో అవగాహన గలవారు. యేసుక్రీస్తు రాళ్ళతో కొట్టమంటే వ్యభిచారిణి రాళ్లతో కొట్టకుండా మనస్సాక్షిచేత గద్దించబడిన వారికంటే... క్రీస్తు సేవాముసుగులో ఆస్తులు కూర్చుకుంటున్న వారు దేవుని దృష్టిలో భ్రష్టులేనని బహిరంగంగానే చర్చలు జరుగుతున్నాయి. క్రీస్తును విమర్శించే వారికంటే క్రీస్తునే బోధిస్తున్నామను కొంటున్న వీరే సేవకు ఆటంకులట! అట్టివారిని సద్విమర్శతో సరిచేయువారెందర్నో నేడు దేవుడు లేపారు. సద్విమర్శల వల్లనైనా అట్టివారిలో మార్పు వచ్చి దేవుని సేవ ఘనంగా జరగాలన్నదే అందరికోరిక. దేవుని సేవ చేయుట ద్వారా మాత్రమే ఎవరైనా వారిని వారి కుటుంబాల్ని దేవుని చేతులకు అప్పగించుకొన గలరు. ఇది లేఖన సత్యము.

★ *ఎవరూ దేవునికిని సిరికిని దాసులైయుండనేరరు* జాగ్రత్తసుమా!

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)



ఎడిటర్‌కు వ్రాయాలంటే :
Y.KANAKA RAJU
POST BOX - 1635,
AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

కార్యాలయానికి వ్రాయాలంటే:
CHRISTAVANAADU
POST BOX - 405,
WALTAIR R.S.
VISAKHAPATNAM - 530 004

## లోకోక్తులు

ప్రేమ ఉన్న చోటనే జీవితం ఉంటుంది. ద్వేషం ఉన్న చోట నాశనం తప్పదు. -గాంధీజీ.

విధ్యార్థులకు ఎలా ఆలోచించాలో నేర్పించాలి కానీ, ఏం ఆలోచించాలో నేర్పకూడదు.-సిడ్నీ షుగర్‌మాన్

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

## భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట..

బైబిల్ × సైన్స్ 45

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

**★ ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచి యున్నాడు; ఆయన వాటికి కట్టడ నియమించెను; ఏదియు దాని నతిక్రమించదు.**

*(గతసంచిక తరువాయి....)*

❑ అంటార్కిటికా వైశాల్యం దాదాపు కోటిన్నర చదరపు కిలోమీటర్లు. శీతకాలంలో దాని చుట్టూ ఉండే సముద్రజలాలు లక్ష చదరపు కిలోమీటర్ల మేరకు గడ్డకట్టిపోతాయి!

❑ అంటార్కిటికాలో ఉండే మంచు నంతా ఒక గదిలో పెట్టాలనుకుంటే ఆ గది పొడవు, వెడల్పు, ఎత్తులు సుమారు 3కోట్ల కిలోమీటర్లు ఉండాలి!

❑ తొలిసారిగా 1820లో కనుగొన్న ఈ మంచుఖండంలో శాశ్వతంగా నివసించే వారెవరూ లేరు. అనేక దేశాలకు చెందిన సుమారు 4000 మంచి శాస్త్రవేత్తలు వస్తూ, పోతూ పరిశోధనలు చేస్తుంటారు.

❑ ఈ దక్షిణ ధ్రువం నేల మీద నివసించే జంతువుల్లో అతి పెద్దది ఎంటో తెలుసా? 12 మిల్లీ మీటర్లుండే బుల్లి కీటకం! సముద్ర జంతువులు మాత్రం పెంగ్విన్లు, తిమింగలాలు, సీళ్ళులాంటివి కనిపిస్తాయి.

❑ సుమారు 20 లక్షల సంవత్సరాలుగా వర్షం కురియని ప్రాంతాలు కూడా ఇక్కడ ఉన్నాయి!



❑ ఇక్కడి సముద్ర జలాల్లో దొరికే క్రిల్స్ అనే జలచరాలను రోజుకు 4 టన్నుల వంతున తింటూ తిమింగలాలు సమారు ఆరు నెలల పాటు కాలక్షేపం చేస్తారు. ఒక తిమింగలం ఒక్క రోజులో తినే ఆహారం ఒక మనిషికి నాలుగేళ్ళు సరిపోతుంది!

***అంతా వ్యతిరేకం!***

అంటార్కిటికా అంటే గ్రీకు భాషలో ఆర్కిటికాకు వ్యతిరేకమని అర్థం. పరిస్థితులన్నీ అలాగే ఉంటాయి. ఆర్కిటికా (ఉత్తర ధ్రువం) భూభాగాల మధ్య ఉండే సముద్రమైతే, అంటార్కిటికా (దక్షిణ ధ్రువం) సముద్రా జలాల మధ్య ఉండే భూభాగం. భూమి స్వూర్యుడి కేసి కాస్త ఒరిగి ఉన్నందున ధ్రువాల్లో వేసవి, శీతాకాలాలే ఉంటాయి. వేసవిలో సూర్యుడసలు అస్తమించడు. శీతకాలంలో సూర్యుడసలు ఉదయించడు. ఆర్కిటికాలో ఆరు నెలలు సూర్యుడు కనిపిస్తూనే ఉండే వేసవి సమయంలో, అంటార్కిటికాలో ఆరు నెలల పాటు సూర్యుడు కనిపించని చీకటి శీతకాలం ఉంటుంది.

సేకరణ, వివరణ: వై.ఎల్.రవిరాజు

**క్రైస్తవనాడు మీకు క్రమంగా రావట్లేదా?! అయితే మీ చందాలను / ప్రకటన రుసుములను వెంటనే కార్యాలయానికి పంపి రెగ్యులరైజ్ చేయించుకోవాలని తెలియజేస్తున్నాం.**

క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదని గమనించండి

గమనిక : మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాను కట్టి సహకరించండి

క్రైస్తవనాడులో ప్రచురించబడే రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు.

**క్రైస్తవులకో విన్నపం!** మీ సహకారం దేవునికి తెలిస్తే చాలు లోకానికి తెలియక్కర్లేదన్న భ్రమలో జీవించకండి. క్రీస్తు సేవలు బహిరంగంగానే చేయాలి. ఆ సేవలు లోకాన ఘనంగా ప్రకటించాలి, ప్రచురించబడాలి. అవి చదివిన అనేకులు పురిగొల్పబడి సేవ చేస్తారన్నది గమనించండి. తద్వారా సేవ మర్కొకువగా విస్తరించబడుతుంది.

ఇది దేవుని చిత్తం.

**మీ సేవలు సహకారాలు రహస్యమన్న బోధ సాతాను సంబంధీకులది. అది సాతాను ఎక్కుపెట్టిన అస్త్రం.**

ఆ అస్త్రానికి మీరు బలికాకూడదన్నదే మా కోరిక. దీనిపై లేఖనాపూర్వక వివరణ కావాలంటే క్రైస్తవనాడు పేపర్లు పాతవి మరియు కొత్తవి రప్పించుకొని చదవండి. అనేక ఆశ్చర్యకర నిగూఢ మర్మాలు తెలుస్తాయి. మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి -క్రైస్తవనాడు

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

(గత సంచిక తరువాయి)

యేసుతో కూడ సమానులం కాలేము. కొంతమంది చాల నిర్లక్ష్యంగా ప్రభువైన యేసును నా సహోదరుడైన యేసు అనటం నాకు భరింపరాని అమర్యాదగా అన్పిస్తుంది.

బైబిల్ ఈ విధంగా చెప్తుంది - "నీవు దేవుని మందిరమునకి పోవునప్పుడు నీ ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుము. బుద్ధిహీనులు అర్పించునట్లుగా బలి అర్పించుటకంటే సమీపించి ఆలకించుట శ్రేష్టము. వారు తెలియకయే దుర్మార్గపు పనులు చేయుదురు. నీవు దేవుని సన్నిధిలో అనాలోచనగా పలుకుటకు నీ హృదయమును త్వరపడినియ్యక నీ నోటిని కాచుకొమ్ము. దేవుడు ఆకాశమందున్నాడు నీవు భూమి మీద ఉన్నావు. కావున నీ మాటలు కొద్దిగా ఉండవలెను. విస్తారమైన పని పాటుల వలన స్వప్నము పుట్టను. పెక్కు మాటలు పలుకు వాడు బుద్ధిహీనుడగును." - (ప్రసంగి 5:1-3).

దేవుని సన్నిధికి వచ్చినప్పుడు మర్యాదగా వద్దాము. ప్రార్ధనకు సరియైన వాతావరణము పరిశుద్ధాత్మ దేవుడు నీలో కలిగించేంతవరకు ఆయన సన్నిధిలో మౌనముగా కనిపెట్టుము. దేవుడు మన మధ్య ఉన్నాడు అని స్పృహ కలిగి ఉందాము. మన చుట్టు ఉన్న ప్రపంచగోలను మర్చిపోదాము. ఆ విధంగా ఆయన సన్నిధిలోకి వెళదాము.

ఈ ప్రాధమిక సిద్దపాటు ఏకాగ్రతతో కూడిన ప్రార్ధనకు అవసరం అస్థవ్యస్తమైన ఆలోచనలతో కూడిన ప్రార్ధనకు కారణము సిద్ధపాటులేని ప్రార్ధనకు ఋజువు. లేఖనము చదవటం ద్వారానో, స్తుతిగీతం పాడటం ద్వారానో ఆయన సన్నిధికి వెళ్ళడం మంచిదను కుంటున్నాను. అయితే అత్యవసర పరిస్థితిలో అలాంటి సిద్దపాటు అవసరం లేదు కాని ప్రార్ధన అత్యవసరస్థితి కాదు. అది సహవాసము.

కొద్ది సేపు ఈ సిద్దపాటు తరువాత దేవుని సన్నిధికి వెళ్ళునప్పుడు


బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్

సిద్దపాటు సరిగా లేదనుకుంటే దేవా! సరియైన హృదయాన్ని నాకివ్వమని ప్రార్ధన చెయ్యి. అప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు నీ రహస్య పాపాన్ని గురించో, దేవునితో నీకు తెగిపోయిన సంబంధాన్ని గురించో, నీలో ఉన్న పాపాలను నీకు తెలియజేసి ఆ విషయాలను గురించి ఏమిచెయ్యాలో నీకు తెలియజేస్తాడు. ఆయన తెలియ జేసినవాటికి విధేయులమై ప్రార్ధనలో ముందుకు సాగాలి. (ఇంకావుంది)

## Statement about ownership and other particulars about The News Paper

FORM - IV

**CHRISTAVANAADU**


TELUGU FORTNIGHTLY

| | | |
|---|---|---|
| Place of Publication | : | Visakhapatnam |
| Periodicity of its Publication | : | Fortnightly |
| Printer's Name | : | Yenuganti Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | 3-178, 5th Lane, Adarshnagar Old Dairyform (Po). Visakhapatnam -530 040 |
| Publisher's Name | : | Yenuganti Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | 3-178, 5th Lane, Adarshnagar Old Dairyform (Po). Visakhapatnam -530 040 |
| Editors' Name | : | Yenuganti Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | 3-178, 5th Lane, Adarshnagar Old Dairyform (Po). Visakhapatnam -530 040 |

I, **Yenuganti Kanaka Raju,** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**March 2009** Sd/- **Yenuganti kanaka Raju**

*లోకోక్తి* : వైఫల్యం నిరాశకు కారణంకాకూడదు, కొత్త ప్రేరణకు పునాది కావాలి. -సాధే.



రెవ.డా.ఎమ్. దేవదాస్ సరోజినీ దంపతులు



**క్రీస్తు ఆత్మ సమాజ సంఘం**

అచ్యుతాపురం మండలం, ఆవసోమవరం గ్రామంలో క్రైస్ట్ ది కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీస్ అధిపతులు **రెవ. డా. ఎమ్. దేవదాస్ మరియు సరోజినీ** దంపతులు నూతన మందిరాన్ని నిర్మించారు. పరిసర ప్రాంతాల్లో గల కాపర్లందరూ పాల్గొన్నారు. విదేశీ ప్రతినిధులు పాల్గొని బలపర్చారు. **రెవ. డానియేల్ బ్రోవెల్ (అమెరికా)** చర్చిని ప్రారంభించారు. మూడు దినాలు జరిగిన సభల్లో **పాస్టర్ ఎం. సుధాకర్** వాక్యం అందించారు.

రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవ హక్కుల కోసం ఏర్పడిన మరో సంస్థ !

ఆల్ ఎ.పి. క్రిస్టియన్ రైట్స్

ప్రెసిడెంట్
పాస్టర్ కె. సుందరరాజు
జనరల్ సెక్రటరీ
రెవ. వి. ప్రభుకుమార్

వివరాలు మార్చి సంచికల్లో

★ యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును



SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES
SANITARY WARE
#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phones : (0891) 2715080, 2714780, 2729880, 6455880,
Mobile : 9346668023, 9347088997

## బహిరంగ సభల్లోను, ఫెలోషిప్‌ల్లోను, కూటముల్లోను, టీ.వి.ల్లోను.....

# దుర్భోధలు బోధిస్తున్న ప్రసంగీకులకు చెక్ పెట్టనున్న క్రైస్తవనాడు

**లేఖనాల్లోనున్న దైవోద్దేశాలు** క్రైస్తవనాడు పాఠకుల కోసం ప్రత్యేకం! త్వర్వలో...

అపూర్వం ! అద్భుతం!! అనబడే విధంగా సంభ్రమాశ్చార్యాల్లో మిమ్మల్ని ముంచెత్తుతూ దేవునిలో బలంగా ఎదిగేందుకు 'క్రైస్తవనాడు' ఎడిటర్ వై. కనకరాజు కలం నుండి జాలువారే ధారావాహిక శీర్షికే

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా''

❑ మీలో అనేకులు ఇంతకు ముందు ఎరుగని లేఖన నిగూఢ మర్మాలు ❑ ఔనా! అని ఆశ్చర్యపరిచే అంశాలు
❑ లేఖనం ఇంతస్పష్టంగా వివరిస్తుంటే ఇన్నాళ్లూ ఎందుకు గ్రహించలేక పోయామని మీ కన్పించక మానదు.
❑ మూస బోధల్లో మిమ్మల్ని మభ్యపెట్టి తమ పబ్బం గడుపుకొంటున్న వారి ఆటలు ఇక సాగవని మీరే చెబుతారు.
❑ దుర్బోధకులను అడ్డగించి సరియైన మార్గాన నడిపించే మార్గదర్శకులుగా మీరే అవుతారు. ❑ పనిలో పనిగా అనేక దుర్బోధకులు వారు వ్రాసిన పుస్తకాలలోను వారు చేస్తున్న ప్రసంగాలు (సభల్లోనైనా లేక టీ.వి.ల్లోనైనా) లేఖన వెలుగులో అవి ఎంతవరకు నిజమోనన్న వివరణలూ వస్తాయి. వారి వారి పేర్లతో సహా సంపూర్ణ వివరాలిస్తూ ఆయా రచనలు సాగుతాయి. బట్టబయలు కాబోతున్న దుర్బోధకుల ఆట కట్టించండి. తద్వారా దేవునిలో మీరు ఎంత ఎదిగారో లోకానికి కన్పరచుకోండి! దేవునిలో అత్యధిక మహిమను పొందండి!! అనేకులకు ఆ మహిమను పొందేవారిగా చేయండి!!!

మీ సందేహాలు మాకు ఉత్తరాల ద్వారా పంచుకోండి. జవాబులు క్రైస్తవనాడు ద్వారా పొందండి. మీ ఫోటో, అడ్రసు, ఫోన్ నెంబరు తప్పక పంపండి. ఈ ఆర్టికల్ ప్రారంభించమని ఎప్పటినుండో అనేక మంది సహోదరులు నన్ను కోరుతున్నారు. తగిన సమయంలో దేవుడే మొదలు పెట్టిస్తాడు బ్రదర్ అంటూ వారికి చెప్పేవాడిని. ఇప్పుడు మొదలు పెట్టిస్తున్నందుకు దేవునికి స్తోత్రం.

**శ్రమదినాల్లోనున్నామా?** ఉన్నామనే చెబుతున్న బోధకుల్లో కొందరి పేర్లను వీలైతే వారి ఫోటోలతో సహా వివరిస్తాం. క్రైస్తవులు ప్రతీయేడు ఈ సమయంలో శ్రమదినాల్లో ఉంటారని లేక ఉండాలని బోధిస్తున్న వారి బోధను గూర్చి
'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా!?!' చదివి లేఖనాలకు లోబడి బలపడండి. దుర్బోధకులను ఖండించండి!

**ఎన్నికల సిత్రాలు** క్రైస్తవనాయకులు - రాజకీయాలు

శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి !!

## మరనాత వేద పాఠశాల - విశాఖ

మరనాత విశ్వాస సమాజపు పరిచర్య



తెలుగు వారికి సువార్తను అందించే మహోద్యమంలో సుశిక్షితులైన సువార్తికులు, కాపరుల కొరత తీవ్రంగా ఉంది. పనివారు ఎంత మంది ఉన్నా చేయవలసిన పని ఎంతో మిగిలి ఉంది.
సత్య సువార్త మార్పులేనిది కాని మారుతున్న కాలానుగుణంగా సువార్త పరిచర్య పద్ధతులలో మార్పు రావాలి. రెండు దశాబ్దాలకు పైగా **మరనాత వేదపాఠశాల** యువతను సేవ, వాక్య తర్ఫీదులో దైవ సేవకు, దేశసేవకు అక్కరకు వచ్చే యోధులుగా తీర్చిదిద్దుటలో ఉన్నతస్థాయికి చేరుకున్నది. దైవజనులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారి ఆధ్వర్యంలో ప్రకృతి అందాలొలికే విశాఖ నగరంలో శిక్షణ అందివ్వబడుచున్నది.

నిర్వహించు కోర్సు : 1) Diploma in Biblical Studies (D.B.S)
రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th)
మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

ఈ కోర్సుకు అర్హతలు : రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18 సం॥ల పైన వయస్సు గలవారు .
భోజనము, వసతి : ఉచితం
బోధనా భాష : తెలుగు
స్త్రీలకు ప్రత్యేక వసతి.

వేద విద్యలో భాగంగా ఆసక్తి పరులకు సంగీతం, కంప్యూటర్, ఆంగ్ల భాషలలో ప్రత్యేక శిక్షణ.

వేద విద్య పూర్తిచేసినవారికి సంఘ స్థాపన, సేవార్థమైన ప్రోత్సాహ మియ్యబడును.

**ప్రత్యేకతలు**
విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం. వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము .

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 30/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.



ప్రారంభ తేది : జూన్ చివరి వారంలో, 2009

వివరములకు సంప్రదించవలసిన చిరునామా :
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
డోర్.నెం. 50-1-61/3 అల్లూరి సీతారామరాజు నగర్, సీతమ్మధార,
విశాఖపట్నం - 530 013. 9949590555,(0891) 2793296

ప్రతీనెల విశాఖలో...

రెవ. డా. **పి.జె. స్టీఫెన్‌పాల్** ప్రసంగాలు!



ఆఖరి శనివారం
**కళాభారతి ఆడిటోరియం**
మద్దిలపాలెం
**సా॥ 6 గం॥ల నుండి**

Advt.

# విశాఖ - కాకినాడ తీరం ఇక పెట్రో కారిడార్

ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం- కాకినాడ- రాజమండ్రి మధ్య ప్రతిష్టాత్మక పెట్రోలియం, కెమిక్, పెట్రో కెమిక్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (పీసీపీఐఆర్) ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు గుజరాత్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో ఈ తరహా ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్లు ఏర్పాటు చేయడానికి కేంద్ర కేబినేట్‌కు చెందిన ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆమోదం తెలిపింది. విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ నేతృత్వంలో సమావేశమైన కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమావేశం అనంతరం హోం మంత్రి చిదంబరం తెలియజేశారు. ప్రాజెక్టులకు సంబంధించి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. పెట్టుబడులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న నిబంధనలకు లోబడి ఈ ప్రాజెక్టులు ఏర్పాటవుతాయని చెప్పారు. విశాఖపట్నం - కాకినాడ -రాజమండ్రి మధ్య ఏర్పాటు చేయబోయే పీసీపీఐఆర్‌లో ప్రధానంగా పెట్రోకెమికల్ పరిశ్రమలకు ఉత్పత్తి, పాలనాపరమైన సౌకర్యాలతో పాటు ఇతరత్రా అనుబంధ సౌకర్యాలు కూడా కల్పిస్తారు.

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

## సైన్స్

- మానవుడి జీర్ణవ్యవస్థలోని 'ఆహారవాహిక' భాగంలో ఆహారం పెరాస్టాలిటిక్ చలనాలను చూపుతుంది
- జీర్ణాశయం స్రవించిన జఠరరసంలో ఉండేముఖ్యమైన పదార్థాలు... హైడ్రోక్లోరిక్‌ఆమ్లం, ఎంజైములు.
- జీర్ణాశయంలో స్రవించిన 'హైడ్రోక్లోరిక్ ఆమ్లం పెప్సినోజెన్ అనే రసాయనాన్ని పెప్సిన్‌గా మార్చడమేకాకుండా బ్యాక్టీరియాలను సంహరిస్తుంది

## జనరల్ నాలెడ్జ్

- ప్రజల అవసరాలు తీరుస్తూ, సౌకర్యాలుకల్పిస్తూ, అధికారం కలిగి ఉన్న బాధ్యత గల వ్యక్తులతో కూడినదే ప్రభుత్వం.
- దేశంలోని పౌరులు తమకు నచ్చిన మతాన్ని అనుసరించవచ్చు ఈ హక్కును మత స్వాతంత్ర్యపు హక్కు అంటారు.
- జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని (రిపబ్లిక్ డే) జరుపుకుంటాం.
- వేదకాలం తరవాత సమాజంలో జరిగిన మార్పు - సంస్కృతభాషలో ఇతిహాసాలు,ఉపనిషత్తులు, పురాణాలు రాయడం.

## భారతీయం

- ఔరంగజేబు రచించిన గ్రంథం రఖిత్-ఇ-ఆలంఘీర్
- 1582లో అక్బరు స్థాపించిన నూతన మతతత్వం దీన్-ఇ-ఇలాహి
- ఔరంగజేబు చేతిలో మంణించిన శివాజి కుమారుడు శంభూజీ
- నవరత్నాలు మొఘల్ సామ్రాజ్యానికి సంబంధించిన అక్బర్ చక్రవర్తి కాలంలో ఉండేవారు.
- తబాకత్-ఇ-అక్బర్‌ని రచించినది నిజాముద్దీన్ అహమ్మద్
- వింద్య, సాత్పూర పర్వతాలకు దక్షిణం వైపు దక్కను పీఠభూమి ఉంది.
- శివాజీ క్రీ.శ. 1680 సంవత్సరంలో మరణించాడు
- భాతదేశంలో పొడిగా ఉండే వేడిగాలులు ' మే నెలలో వీస్తాయి'.
- కర్ణాటకలోని కోలారు, హట్టి గనులు 'బంగారం'నకు ప్రసిద్ధి.
- హరప్పా నాగరికత ప్రజలు ఇళ్లు కట్టడానికి కాల్చిన ఇటుకలను, సున్నమును ఉపయోగించారు.

*లోకోక్తి :* అహింస అంటే ప్రతీకార వాంఛ లేకుండా అన్యాయాన్ని ప్రతిఘటించటం. అసమానత నుంచి హింస, సమానత నుంచి అహింస పుడతాయి-మహాత్మాగాంధీ.




ఫ్లాష్...ఫ్లాష్...
13-3-09న జరిగిన కాపర్ల సదస్సులో ప్రసంగించిన బ్రదర్ ఎం. అనిల్ కుమార్. నిర్వాహకులు రెవ. డా. ఎం. ఎ. పాల్ మరియు విశాఖ క్రైస్తవ నాయకులు
సంపూర్ణ వివరాలు తదుపరి సంచికలో...

**రెండింట్లోనూ పాల్గొన్న రెవ. డా. ఎం.ఎ.పాల్**




8-3-09న విశాఖపట్నం వై.యం.సి.ఎ. ఆడిటోరియంలో అభ్యర్థులను ప్రకటించిన ఆలిండియా క్రిస్టియన్ పార్టీ.కార్యక్రమంలోపాల్గొన్న రెవ. డా. కె. డేవిడ్ రాజు మరియు రెవ. డా. ఎం.ఎ.పాల్ తదితరులు
వివరాలు తదుపరి సంచికలో...

బైబిల్ ప్రామాణికంగా ఎడిటర్ కలం నుండి అనేక లేఖన మర్మాలను లోకంలో జరుగుతున్న వాటితో సరిపోలుస్తూ వివరించబడుతున్న సంచలనాత్మక వివరణలు...



## తండ్రియైన దేవుని ప్రేమ మన ప్రభువైన యేసుక్రీస్తుకృప పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసం మాకు తోడుండగా... "క్రైస్తవనాడు విజయాలకేం కొదువ"

దేవునిలో నా జతపనివారలు, క్రీస్తునందు సహోదరులు, క్రైస్తవనాడు పాఠకులందరిదీ విజయం

★ దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానమును యేసుక్రీస్తునందు వెల్లడి పరుచుటకు మా హృదయములలో ప్రకాశించెను. మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుటలేదు గాని క్రీస్తుయేసును గూర్చి-ఆయన ప్రభువనియు, మమ్మును గూర్చి- యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము.

**దేవునికే మహిమ**

పై వాక్యం మా యెడల ముమ్మాటికి నిజమని నిశ్చయంగా చెప్తున్నాం. పరిచారకులంగానే మమ్మల్ని మేం భావిస్తున్నాం. కాబట్టే ఎవరు ఎప్పుడు పిలిచినా పలుకుతున్నాం. అవకాశమున్నా లేకున్నా కలిసేందుకు ప్రయత్నిస్తున్నాం. అనేకుల్ని కలుస్తున్నాం. కుటుంబం యావత్తూ సేవకై ఇష్టపడి కష్టపడుతున్నాం. వచ్చినదేదైనా.... ప్రభువు సేవలోనే సద్వినియోగపరుస్తూ తరిస్తున్నాం. మా వెనుక మాట్లాడుకొనే వారి మాటల్ని మా చేతల్తో అనగా పరిచర్య రూపాన చూపి దేవుని ఆశీర్వాదానికి నోచుకొంటున్నాం.

— అందుకు దేవునికి స్తోత్రం

## క్రైస్తవనాడుపై అభిప్రాయాలు...



**బ్రదర్ జి.ఎస్.జాన్**
బేతేల్ అసెంబ్లీ ప్రార్థనామందిరం
పి.ఎం.పాలెం, విశాఖ-41

ప్రియమైన 'క్రైస్తవనాడు' పాఠకులకు క్రీస్తు యేసు ప్రశస్తనామములో వందనములు. 'క్రైస్తవనాడు' పక్షపత్రిక దిగ్విజయంగా నడుస్తున్నందుకు నాకెంతో సంతోషంగా ఉంది. మన ప్రభువును స్తుతించుచున్నాను. పత్రిక ఎడిటర్ వై.కె.రాజు, ఆయన కుటుంబాన్ని అభినందించుచున్నాను. పత్రిక ద్వారా నేనెంతో వాక్యమును తెలుసుకొని నూతన సంగతులు గ్రహించాను. పత్రిక ప్రతియేటా ప్రభువు చిత్తము నెరవేర్చుతూ అనేకులకు మేలుకరంగా ఉండాలని నా ఆకాంక్ష, నా ప్రార్థన.

ఎడిటర్ వై.కె.రాజు మా సంఘ సభ్యుడని తెలియజేయడానికి ఎంతో సంతోషించుచున్నాను. ఆయన పి.ఎం.పాలెంలో ఉన్నప్పుడు హిందువు. ఆయన భార్య శ్రీమతి మంగమ్మ ముందుగా ప్రభువును అంగీకరించింది. అందువల్ల ఆయన ఇంటికి వెళ్లి వాక్యము చెప్పడానికి నాకు అవకాశం దొరికింది. ఆయన ఆయన భార్య ముంచబడిన బాప్తిస్మము తీసుకున్నారు. ఆయనలో ఉండే ప్రత్యేకత బైబిలు ఎప్పుడూ ఆయన చేతిలో ఉంచుకొనుట. బస్సులో వున్నా, ఎక్కడున్నా బైబిల్ చదువుట. ఆ రీతిగా వాక్యమును నేర్చుకొని ప్రభువులో స్థిరపడ్డారు. పెయింటింగ్ పని చేసుకుంటూ పత్రికలు వ్రాసి పంచిపెట్టుట ప్రారంభించారు. వాక్యజ్ఞానం పొంది కొంతమంది దేవుని బిడ్డల ప్రోత్సాహంతో 'క్రైస్తవనాడు' పత్రిక ప్రారంభించి జయకరంగా కొనసాగిస్తున్నందుకు ఆయన చాలా అభినందనీయుడు. సరిపడిన డబ్బు ఆయన చేతిలో లేకపోయినా విశ్వాసముతో ఈ గొప్ప పరిచర్యను అంకితభావంతో కొనసాగించుచున్నాడు. ప్రభువైన క్రీస్తు యేసు ఇంకా ఆయనను తన ఆత్మతో నింపి బలపరిచి ప్రతి అవసరము తీర్చి ముందుకు నడిపించు గాక! ఈ పత్రిక ద్వారా సహోదరులకు బైబిల్ చదువుట యందు ఆసక్తి, బైబిల్ జ్ఞానం కలుగజేయుటకు కృషిచేయుచున్నారు. పత్రికసంపాదకులు, వారి బృందము క్రీస్తు గొప్ప ప్రేమను బయలుపరచుచు ఆంధ్ర క్రైస్తవులనుసరియైన భక్తి మార్గములో నడిపించాలని కోరుకుంటున్నాను. పత్రిక కొరకు తరచుగా ప్రార్థిస్తానని, చేతనయిన సహాయం అందిస్తానని పత్రికాముఖంగా ప్రకటించుచున్నాను.

ప్రభువు కృప మనకందరకు తోడుగా ఉండును గాక!

## డెబ్బది సంవత్సరములు పైబడినను సువార్తా కరపత్రాలు అనేక ప్రాంతాల్లో నిలబడి పంచే బ్రదర్ జి.ఎస్. జాన్ గారి పరిచర్యా పద్ధతులు ఎందరికో అనుసరణీయం.

క్రీస్తులో నా తొలి అడుగుల ప్రయాణం మొదలైంది మా పాస్టరైన బ్రదర్ జి.ఎస్.జాన్ గారితో క్రీ.శ. 1998 ద్వితీయార్థంలో. క్రీస్తుని నేనెరిగినప్పటినుండి ఇప్పటి వరకు ఈ ప్రయాణం అప్రతిహతంగా ప్రభువు కొనసాగిస్తున్నారు. ఇది నా కడమట్టుకు సాగాలని నేనెంతో కోరుచున్నాను. నేనే కాదు గాని నా కుటుంబం, స్నేహితులు, క్రీస్తునందు జతపనివారలు, బంధువులు అందరూ ఆలాగుననే క్రీస్తునందు బలంగా కొనసాగాలని దేవుని వేడుచున్నాం. మా మనవి విన్న దేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా కృతజ్ఞతా స్తోత్రములు చెల్లించుచున్నాము -ఆమేన్. -ఎడిటర్.

# మీ ప్రశ్న - ఎడిటర్ జవాబు

ప్రభువునందు ప్రియులకు! అనేక ప్రాంతీయులు వారి సందేహాలు, విభిన్న ఆలోచనలవల్ల ఉత్పన్నమయ్యే అనేక సంశయాలను నాతో అనేక విధాలుగా పంచుకుంటూ జవాబు రాబట్టాలని ఆశిస్తున్నారు. వాటినే ప్రశ్నలుగా ఇస్తూ వాటికి నా జవాబులు వరుసగా మరనేకులు ఎరుగుతూ ప్రభువునందు బలపడాలని ఆశిస్తున్నాను. అందుకు నిదర్శనమే ఈ శీర్షిక. మీమీ ప్రశ్నలు కూడా సంధించండి! తగు విధంగా జవాబు పొందండి!!

★ సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దాని వలన సంతోషము పుట్టును సమయోచితమైన మాట ఎంత మనోహరము.

ప్రశ్న: కొందరు తమ బ్రతుకులు, కుటుంబస్తుల బ్రతుకులు లోకానికి గొప్పగా కనబడాలని అనేక విధాల తాపత్రయపడుతుంటారు?

**జవాబు:** ఒకటే కారణం? "అవిశ్వాసం." ఎందుకని మీకాశ్చర్యం కల్గుతోందా? అయితే చిత్తగించండి.... ఏమీలేనీ తమను ఇంత ఉన్నతస్థితికి దేవుడు తీసుకెళ్ళాడని బహిరంగ సాక్షాలనేకం ఇచ్చుకుంటున్నవారు వారి పిల్లలను వారిలాగే దేవుడు చేయలేడా? ఆలోచించండి. వీరినలా మార్చిన దేవుడు వీరి కుటుంబాన్ని అలా మార్చలేరన్న అపనమ్మకమెందుకు? మన విషయమైనా, మన పిల్లల విషయమైనా దేవుని శక్తి ప్రణాళిక మారదు. ఆయన మార్పులేని దేవుడు. వీరి ఆలోచనలే మారిపోయి సొంత ప్రణాళికలతో దేవునికి దూరస్థులైపోతుంటారని బైబిలు ఎరిగిన వారెందరో బాధపడ్తు చెప్పుట మీ చెవిన పడలేదా? అందువల్ల మరోసారి చెప్తున్నాను. *మీ కుటుంబాలకు బైబిలు నేర్పండి; వారికి బ్రతుకు ఎట్లో దేవుడే నేర్పుతాడు.* నమ్మాలిమరి! విశ్వాసమంటే అదే. ఇంతకు మునుపటి సంచికల్లోను ఇదే భావమొచ్చునట్లు అనేక రచనలు దేవుడు నాచే వ్రాయించారు. క్రైస్తవనాడు పాత పేపర్లు ఎ4 సైజులో మొదటి రెండు సంవత్సరాలవి విడి విడిగా ఉన్నాయి. పోస్టేజీతో కలిపి ఒక్కసంవత్సరం పేపర్లు (జెరాక్సు కాపీలు) స్పైరల్ బైండింగ్‌తో కలిపి రూ400లు మాత్రమే. రప్పించుకొని దేవుని జ్ఞానపు లోతుల్ని ఎరుగుతూ బిడ్డలకు నేర్పుతూ ప్రభువులో బలపడండి. "సిరి"లో కాకుండా "దేవుని"లో బలపడండి. అదే మనకు "ఆశీర్వాదం." దేవునిలో బలపడుతుంటే యదార్ధమైన "సిరి" దానంతటదే వస్తుంది. ఇది బైబిలు మాట. అపుడు లోకంలో ఘనత మనకు అలాగే వస్తుంది -ఆమెన్.

ప్రశ్న: ఆశీర్వాదం పత్రిక ఎలా ఉంటుంది?

**జవాబు:** ఆశీర్వాదంగానే ఉంటుందనుటలో సందేహమేలేదు చూసారుగా.

ప్రశ్న: ఆశీర్వాదం స్లోగన్ "బాల్యంనుండి వార్ధక్యం" వరకు అని ఉంది, అలాగే ఉంటుందా?

**జవాబు:** తప్పక అలాగే ఉంటుంది. సర్వలోకులకు తండ్రియైన దేవుడొక్కడే. కాబట్టి దేవుని పిల్లలందరికి సత్యాలను మాత్రమే బయల్పరస్తుంది ఆశీర్వాదం. ఆసత్యాలు. ఆసంబద్దాలు రాకుండునట్లు జాగ్రత్త పడుతూ దేవుని వేడుతున్నాము. బాల్యపు చదువులనుండి వార్ధక్యంలో ఉన్న వారందరినీ అలరించేట్లు ఆశీర్వాదం ఉంటుంది. మత కుల జాతి బేధాలు లేకుండా ఆశీర్వాదం అందరికీ నచ్చేట్లు ఉంటుందని భరోసా ఇస్తున్నాం. ప్రతి పత్రిక దాచుకొనే విధంగా వస్తుంది. అందున్న అంశాల్లో అధిక శాతం అలాంటివి మరి! ఏవి ఎంతున్నను యేసుక్రీస్తును మహిమ పర్చుటలో ఆశీర్వాదం ప్రతి పత్రిక ముందుంటుందని నేను భరోసా ఇస్తున్నాను. చూసి మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

ప్రశ్న: క్రైస్తవేతరులను గూర్చి వారు కొలిచే దేవుళ్ళనుకునే వారిని గూర్చి వ్రాస్తారా?

**జవాబు:** సమస్త విషయాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాం. అవి చదివిన వారందరిని దేవుని గూర్చి ఆలోచింప జేస్తుందనుట అతిశయోక్తి కాదు. ఆలోచించువారికి దేవుడే తగు జ్ఞానాన్ని దయచేస్తారు.

ప్రశ్న: క్రైస్తవనాడు పరిస్థితేంటి?

**జవాబు:** ఎప్పటికప్పుడు మరింతగా మిమ్మల్ని ప్రభువు వాక్య వివరణల్తో ఘనంగా అలరిస్తుంది. ఆ వరవడి అప్రతిహతంగా సాగాల్సిందే. క్రైస్తవనాడు ప్రభువు సేవలో "సంపూర్ణంగా" పాలుపంచుకుంటుంది. కొత్త పోకడలు పోతుంది! చూస్తుండండి. అనేకులకు సహాయకారిగా ఉంటుంది. దానికి తండ్రియైన దేవుడు ఆయన కుమారులైన యేసుక్రీస్తు సహాయసహకారాల వలన వచ్చే 'ఆశీర్వాదం' మరియు 'స్తోత్రం' పత్రికలే ఓ కారణం కాబోతున్నాయి. మీ అందరి ప్రేమపూర్వక ప్రార్ధనలు చందాలే ఇంకో కారణం.

## ఆర్ఫనేజ్ హోమ్స్ ( అనాథ శరణాలయం) పేరిట జరుగుతున్న సేవల వివరాలు *ఏప్రిల్ నుండి....*

*తప్పక చదవండి*




**ఇదో శరణాలయం..!.. విశాఖపట్నం వెదుళ్లనరవలో ఉంది.**

ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో ఇటువంటి శరణాలయాలు కనబడ్తాయి. వాటి అధిపతుల్లో కొందరు పిల్లల్ని బాగా చూస్తే మరికొందరు బాగా చూడని వారు ఉన్నారని మా దృష్టికొచ్చింది. అవకాశాన్ని బట్టి మేము ఆయా విషయాలు ప్రచురిస్తాం. మా వంతుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. ఈ విషయంలో మీరంతా సహకరించాలని ఆశిస్తున్నాం. నేటి బాలలే రేపటి పౌరులన్న నెహ్రూ మాటే మాకు ప్రేరణ. ఇది చదివైనా శరణాలయాల్లోనున్న బిడ్డలను చక్కగా ఆదరిస్తే మా ప్రయాస సఫలమైనట్లే. అందుకు పాఠకుల సహకారం ఎంతైనా అవసరం. మీకు తెలిసినటువంటి శరణాలయాల వివరాలు మాకు తెలియజేస్తే వాటి విషయంలో కూడా మేము స్పందించి అనేకులకు తెలియజేయుటకు అవకాశముంటుంది.

*రెవ. డా. పి.జె.స్టీఫెన్‌పాల్ గారు జనవరిలో విశాఖపట్నం గురజాడ కళాక్షేత్రం లో చేసిన ప్రసంగ సారాంశం ఆర్టికల్‌గా మార్చి సంచికలో.... క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం*



డా॥ ఎన్. జయపాల్ ప్రసంగీకులుగా విశాఖపట్నం గురజాడ కళాక్షేత్రంలో సభలు ఘనంగా జరిగాయి. అనూహ్యంగా విశ్వాసులు హాజరయ్యారు.



నాటి ప్రసంగం శీర్షికగా త్వరలో మీ క్రైస్తవనాడులో



బ్రదర్ జడ్సన్ అబ్రహం మరియు సిస్టర్ ప్రీతాజడ్సన్ ప్రసంగీకులుగా విశాఖపట్నం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో సభలు జరిగాయి.

క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు ☞ చందాలు పంపి పొందొచ్చు

RNI APTEL/2006/17980

★ నా వైపు తిరిగి నన్ను కరుణింపుము



# CBCNC

### యలమంచిలి

# ఆంధ్ర సెంటినరీ బాప్టిస్ట్ చర్చి


### వేదికగా...

**అవనిగడ్డ నుండి ఇచ్ఛాపురం వరకు**

# 30వ, బాప్టిస్టు స్త్రీల సహవాస కూటములు

**30**వ, బాప్టిస్టు స్త్రీల సహవాస కూటములు యలమంచిలిలో గల ఆంధ్రా బాప్టిస్టు చర్చిలో ఫిబ్రవరి 11 నుండి 14వరకు ఘనంగా జరిగాయి. సంఘ అధ్యక్షులు, కార్యవర్గం, కాపరి, నాడు జరిగిన కార్యక్రమ ఏర్పాట్లు ఘనంగా చేసారు. ఇతర ప్రాంతాలనుండి వచ్చిన స్త్రీలందరికి వసతి, భోజన ఏర్పాట్లు ఎంతో శ్రేష్టంగా చేసారని వారందరు చర్చించుకొనుట వినిపించింది. మరికొందరు స్త్రీలైతే స్థానిక సంఘం వారు చేసిన ఏర్పాట్లను మరువలేకున్నామన్నారు. ఈ విషయంలో సంఘాధ్యక్షులు రెవ. టి.డి.యస్. కుమార్, పాస్టర్ ఇశ్రాయేలు రాజు, కార్యవర్గ సభ్యులు ఎంతైనా అభినందనీయులేనన్న మాటలే అక్కడ విన్పించాయి. స్త్రీలే పాల్గొని స్త్రీలే బోధించు ఇటువంటి సహవాసాలు జరుగుట నేడు ఎంతైనా అవసరం. తద్వారా వారెంతో బలపడుతూ వాక్యంలోను, పరిచర్యల్లోను మరి ఘనంగా పాల్గొనుటకు అవకాశముంటుంది. ఈ విధంగా స్త్రీల సహవాసం ప్రారంభించాలన్న తలంపు, దాని ఆచరణ నేటికి 30 సంవత్సరాల నాడే సిస్టర్ భారతమ్మచే తునిలో ప్రారంభించబడిందట! తర్వాత కొంత కాలానికి సిస్టర్ జెస్సీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొచ్చిందని తెలుస్తోంది. నాటినుండి ఆమె అప్రతిహతంగా నేటివరకు కొనసాగిస్తూనే ఉన్నారు. కేవలం స్త్రీలే పాల్గొనే ఈ సహవాసం కోస్టల్ జిల్లాల బాప్టిస్టు సంఘాలు ప్రవేశపెట్టి నడుపుట ఎంతైనా హర్షించదగినదే. ఈ విధానం అందరూ ఆచరించదగిందే. ఈ స్త్రీల సహవాసంలో రెవ.డా. శ్యామలా సుకుమార్ వాక్యమందించి కూడిన అందరిని బలపర్చారు. కోస్టల్ జిల్లాలలో సుమారు 250 పైబడే బాప్టిస్టు సంఘాలున్నాయని స్థానిక బాప్టిస్టు సంఘాధ్యక్షులైన రెవ. టి.డి.యస్. కుమార్ చెప్పారు. సుమారుగా అన్ని సంఘాలనుండి స్త్రీలు వచ్చి ప్రతియేడాది ఒక్కో జిల్లాలో జరిగే బాప్టిస్టు స్త్రీల సహవాసాన్ని జయప్రదం చేసుకొనుట ఎంతైనా అభినందించ దగిన విషయం. నేటి 30వ వార్షికోత్సవ సహవాసానికి వచ్చినవారందరూ ఎంతో సంతోషంగా ప్రభుని మహిమపర్చారు. తమ సంతోషాన్ని స్థానిక ప్రజలకు కనబర్చి ప్రభువు పరిచర్యయందున్న ప్రేమ, ఐక్యత, సహనాన్ని చాటారు. ఇట్టి సహవాసాలు ప్రతి సంఘం వారు జరిపితే ప్రభువుని గూర్చిన వార్త మరింత వేగంగా విస్తరిస్తుందనుటలో ఎటువంటి సందేహమును లేదు. మనం కూడా వీరందరికొరకును, అలాగున పురిగొల్పబడి పరిచర్య చేయుటకు ముందుకొచ్చే రాబోవు తరం వారి కొరకునూ ప్రార్థించాల్సిన అవసరత ఎంతైనా ఉందని అనేకులు నాడు అక్కడ తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.





❑ కోర్టు ఉత్తర్వుల మేరకు న్యాయసమ్మతంగా ఘనంగా జరిగిన సి.బి.యన్.సి.54వ మహాసభ

❑ స్థలం : బొబ్బిలి

❑ వేదిక : స్థానిక సెంటినరీ బాప్టిస్టు దేవాలయం

❑ తేదీలు : జనవరి 29 నుండి 31 వరకు

***ఈ మహాసభలో:*** నామినేటింగ్ కమిటీ రిపోర్టు ప్రకారంగా 2009 నుండి 2014 వరకు 5సంవత్సరాల పాటు సి.బి.యన్.సి. నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ మరియు ఫైనాన్స్ బోర్డుల ఎన్నిక జరిగింది. ఎన్నికైన బోర్డుల్లో కొన్నిటి వివరాలిలా ఉన్నాయి.

| | | |
|---|---|---|
| అధ్యక్షులు | : | శ్రీ. **వి.వి.కె. శర్మ** గారు |
| ఉపాధ్యక్షులు | : | శ్రీమతి **కె.జెస్సి శ్రీనివాసరావు** గారు |
| కార్యదర్శి | : | పాస్టర్ **జి.జాన్‌పీటర్** గారు |
| రికార్డింగ్ కార్యదర్శి | : | శ్రీ.**వి.విజయకుమార్** గారు |
| కోశాధికారి | : | శ్రీ **జి.హెరాల్డ్ విలియమ్స్** గారు |
| పెన్షన్ ఫండ్ కోశాధికారి | : | శ్రీ **రెవ.జి. నోవాహూరాజు** గారు |
| ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ | : | శ్రీ **టి.డి.యస్. కుమార్** గారు |
| సెక్రటరీ | : | శ్రీ **కె.దైవసహాయం** గారు |
| ఎడ్యుకేషన్ బోర్డు ఛైర్మన్ | : | శ్రీ **కె.జె.సత్యానందం** గారు |
| కార్యదర్శి | : | శ్రీ **కె. రవిప్రకాష్** గారు |
| అటార్నీ | : | శ్రీ **పి.వెంకటేశ్వరరావు** గారు |

Advt.

★ యెహోవా నీ కృప ఉత్తమత్వమును బట్టి నాకు ఉత్తరమిమ్ము

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20